విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల   శనివారం 14 సెప్టెంబర్ 2024   పేజీలు : 4 వేల : 2.00


## రిజిస్ట్రేషన్ సమయంలో మ్యాప్ జోడించడం తప్పనిసరి ...!




**మన వార్త** భూముల రిజిస్ట్రేషన్-మ్యుటేషన్ సమయంలో ఆ భూమికి సంబంధించిన పటం (మ్యాప్) జోడించడం తప్పనిసరి చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ విధానం ద్వారా భూ వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట పడుతుందని భావిస్తోంది. కర్ణాటకలో 2008వ సంవత్సరం నుంచి దశలవారీగా ఈ ప్రక్రియను అమలు చేస్తున్నారు. ఈ విధానం సత్ఫలితాలనిస్తోందని అక్కడి రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటుండగా.. ధరణి కమిటీ సభ్యులు కోదండరెడ్డి, సునీల్‌కుమార్ ఈ నెల 5వ తేదీన కర్ణాటక వెళ్లి, అక్కడి రెవెన్యూ చట్టాలను అధ్యయనం చేసి వచ్చారు. తెలంగాణ భౌగోళిక వాతావరణం, ప్రస్తుత చట్టాల నేపథ్యంలో ఎలాంటి మార్పులను చేయవచ్చనే విషయంపై ఆ రాష్ట్ర రెవెన్యూ మంత్రితో చర్చించారు. సమగ్ర సర్వే చేపట్టే వరకు..తెలంగాణ ప్రాంతంలో 1936లో భూముల సర్వే జరిగింది. ఆ సమయంలో నిర్ణయించిన భూమి హద్దుల ఆధారంగానే ఇప్పటికీ దస్త్రాలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో భూముల సమగ్ర సర్వే చేపట్టడానికి గత ప్రభుత్వ హయాంలో పలుమార్లు ప్రయత్నాలు జరిగినా పలు అడ్డంకుల కారణంగా ముందడుగు పడలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా సమగ్ర సర్వే చేపట్టాలన్న ఆలోచనతో ఉంది. దీని కన్నా ముందు ఆర్వోఆర్-2020, ధరణి పోర్టల్‌తో ఉత్పన్నమైన భూ యాజమాన్య హక్కులు, సాంకేతిక సమస్యలను పరిష్కరించాలని నిర్ణయించింది. అందుకోసం ప్రస్తుత చట్టం స్థానంలో కొత్త చట్టం తీసుకొచ్చే కార్యాచరణ కొనసాగుతోంది. సమగ్ర సర్వే చేపట్టేలోపు భూ సమస్యలకు కొంత వరకైనా అడ్డుకట్ట వేయాలని సర్కారు భావిస్తోంది. అందులో భాగంగానే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్లకు కర్ణాటక తరహాలో భూముల పటాలను జతచేస్తే వివాదాలకు అడ్డుకట్ట పడుతుందన్నది ప్రభుత్వ ఆలోచన. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కమిటీ సభ్యులు చర్చించిన తర్వాత ఈ విధానంపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. కీలక సమస్యలకు పరిష్కారం..కొన్ని జిల్లాల్లో క్షేత్రస్థాయిలో లేని భూమి కూడా ధరణి పోర్టల్‌లో నమోదై ఉంది. కొందరు రైతుల ఖాతాల్లో విస్తీర్ణం పెరిగి ఉంది. రెవెన్యూ సెటిల్‌మెంట్ రిజిస్టర్‌లో కన్నా ఎక్కువ లేదా తక్కువ భూమి నమోదైన పరిస్థితులు కూడా ఉన్నాయి. ఎక్కువగా నమోదైన భూమిని తొలగించడానికి చిక్కులు ఎదురవుతున్నాయి. నోటీసులు జారీ చేసి ఇలాంటి సమస్యలను పరిష్కరించాల్సి ఉండగా.. నోటీసులు ఇచ్చే అధికారం అధికారులెవరికీ లేదు. చట్టంలో ఈ నిబంధన పొందుపర్చలేదు. క్షేత్రస్థాయి పరిశీలన అవసరం లేకుండానే ప్రస్తుతం రిజిస్ట్రేషన్- మ్యుటేషన్ పూర్తవుతోంది. భూమి పటం జోడిస్తే ఏ భూమికి రిజిస్ట్రేషన్ చేస్తున్నారన్న విషయం స్పష్టమవుతుంది. ఒక్క భూమి ఇద్దరికి(డబుల్) రిజిస్ట్రేషన్ అవకుండా నిలువరించే అవకాశముంటుంది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని పట్టాభూముల్లో కలుపుకోవడం, ఇతరుల భూముల హద్దులను చెరిపేయడం లాంటి వివాదాలకు కూడా ఈ విధానం వల్ల అడ్డుకట్ట పడుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

..

## పదివేలు ఇస్తేనే ఇంటి నెంబర్



**మన వార్త** ఇంటి నంబర్ కేటాయించేందుకు లంచం తీసుకుంటూ గ్రామపంచాయతీ కార్యదర్శి ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా దొరికాడు. నిజామాబాద్ జిల్లా నందిపేట్‌కు చెందిన ఆటో డ్రైవర్ సుభాష్ పంచాయతీ అనుమతి తీసుకుని బైపాస్ రోడ్డులో ఏడాది క్రితం ఇల్లు కట్టుకున్నాడు. ఇంటి నంబర్ కోసం ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేసేందుకు గ్రామపంచాయతీకి పలుమార్లు వెళ్లాడు. చౌడమ్మ కొండూరు పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్ డిప్యుటేషన్‌పై నందిపేట్‌కు రాగా, ఇక్కడి కార్యదర్శి సౌమ్య చౌడమ్మ కొండూర్‌కు డిప్యుటేషన్‌పై వెళ్లారు. ఆర్నెళ్ల క్రితం ఇక్కడకు వచ్చిన పంచాయతీ సెక్రెటరీ నవీన్‌కుమార్‌ను సుభాష్ కలువగా, రూ. 10 వేలు ఇస్తే పని చేసి పెడతానని చెప్పాడు. చివరకు రూ. 8 వేలకు అంగీకరించాడు. పంచాయతీ కార్యాలయంలో ఆటో డ్రైవర్ సుభాష్ నుంచి రూ. 8 వేలు లంచం తీసుకుంటుండగా పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అతడిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రేటర్?వరంగల్‌లో 24 ప్రాంతాల్లో నిమర్జన ఏర్పాట్లు




**మన వార్త** గ్రేటర్ వరంగల్ లో గణేశ్ నిమజ్జనాల ఏర్పాట్లపై అధికారులు పూర్తిస్థాయిలో నిమగ్నమయ్యారు. 15 నాటికి నవరాత్రులు ముగుస్తున్నందున ఈ నెల 16న గణపతి విగ్రహాలను నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. వరంగల్ సిటీ జంట జిల్లాల కలెక్టర్లు ఇప్పటికే వివిధ శాఖల అధికారులతో రెండు మూడుసార్లు సమీక్షలు నిర్వహించారు. మున్సిపాలిటీ తరఫున ఏర్పాట్లు ఎక్కువగా చేయాల్సి ఉన్నందున.. ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని గ్రేటర్?మేయర్‌గుండు సుధారాణి, కమిషనర్‌అశ్విని తానాజీ వాఖడే నిమజ్జనం ప్రాంతాలను ఫైనల్? చేశారు. కమిషనరేట్‌పోలీస్‌బాస్‌అన్ని చెరువులను పరిశీలించారు. 5,400 విగ్రహాలు.. 24 నిమజ్జన పాయింట్లు...ట్రై సిటీలోని 66 మున్సిపల్ డివిజన్ల పరిధిలో ఈ ఏడాది దాదాపు 5,400 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు గ్రేటర్ వరంగల్‌గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు, పోలీస్ అధికారులు తెలిపారు. ఇందులో 4,500 ప్రతిమలు పోలీస్ పోర్టల్‌లో నమోదు చేయగా అపార్టుమెంట్లు, ఆలయాలు, సొంత స్థలాల్లో మరో 900 విగ్రహ మండపాలు ఉన్నాయన్నారు. వీటి నిమజ్జనం కోసం ప్రధాన చెరువులు, సిటీ అవతల ఉండే చిన్న చెరువులతో కలిపి మొత్తంగా 24 ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు. 24 క్రేన్లతో పాటు పెద్ద విగ్రహాలు నిమజ్జనం చేసే వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో మరో 2 భారీ క్రేన్లు అందుబాటులో ఉంచుతున్నారు. హనుమకొండ పద్మాక్షి టెంపుల్ సిద్దేశ్వర గుండం, వరంగల్ చిన్న వడ్డెపల్లి చెరువు, వరంగల్ కోట చెరువు, గీసుగొండ కట్ట మల్లన్న చెరువు, కరీమాబాద్ ఉర్సు గుట్ట రంగం చెరువు, మామునూర్?బెస్తం చెరువు, ఖిలా వరంగల్ అగర్తల చెరువు, మామునూర్ పెద్ద చెరువు, కాజీపేట బంధం చెరువు, చల్లా చెరువు, గోపాల్‌పూర్ చెరువు, బీమారం చెరువు, హసన్‌పర్తి చెరువులను ప్రధాన పాయింట్లుగా ఉన్నాయి. చిన్నవి.. మీడియం.. పెద్దవి...చెరువు లోతు, వెడల్పు, క్రేన్ ఏర్పాట్ల ఆధారంగా ప్రతిమలను చిన్నవి, మీడియం, పెద్దవిగా విభజించారు. 5 నుంచి 8 అడుగుల మధ్య ఉన్న విగ్రహాలను హనుమకొండ సిద్ధేశ్వర గుండం, మీడియం సైజ్?వి?కాజీపేట దర్గా రోడ్డులోని బంధం చెరువు, పెద్దవాటిని పెదమ్మగడ్డ?దాటాక హనుమాన్ జంక్షన్?లోని కోట చెరువులో వేసేలా ఆఫీసర్లు ఏర్పాట్లు చేస్తున్నారు. అంతకంటే పెద్దవిగా ఉండేవాటిని కొందరు కాళేశ్వరం, భద్రాచలం ప్రాంతాల్లో నిమజ్జనం చేసేందుకు వెళ్తున్నారు. మట్టి వినాయకులు, ఆదర్శ పూజలకే..బహుమతులు...ఏటా ట్రైసిటీ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో బహుమతులు ప్రధానం చేయడం ఆనవాయితీగా వస్తోంది. మట్టి వినాయకులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోంది. ఆ తర్వాత ఆదర్శ పూజలు, సేవా కార్యక్రమాలు, నవరాత్రుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించే వేడుకలతో పాటు మండపాల వద్ద ఎక్కువ మంది కాలనీవాసుల ప్రమేయం ఉన్నవారికే బహుమతుల కేటాయింపులో ప్రయారిటీ ఇస్తున్నారు. ఉత్సవ సమితి బాధ్యులు గ్రేటర్ వరంగల్ పరిధిని 7 జోన్లుగా విభజించారు. దాదాపు 200 మంది ప్రతినిధులు సర్వేల్లో పాల్గొన్నారు. 7 జోన్ల పరిధిలో మొదటి, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు ఇందులో నుంచి గ్రేటర్‌పరిధి మొత్తానికి కలిపి ఈ నెల 15న బహుమతులను అందజేయనున్నట్లు వెల్లడించారు.

## ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్లు..
## ముఖ్యమంత్రి కీలక నిర్ణయం






ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్లను వాలంటీర్స్ గా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పై ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ రివ్యూకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్‌ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, పారిశుద్ధ్యం, ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెండర్లు దక్కించుకున్న వారు పనుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లను ఉపేక్షించవద్దని, ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15 రోజుల్లోగా అందించాలన్న సీఎం.. తప్పుడు రిపోర్టులు ఇచ్చే అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం




శేరిలింగపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అధిష్టానం పిలుపు మేరకు పెద్ద ఎత్తున అరికెపూడి గాంధీ ఇంటి వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ శ్రేణులు..ఒక్కసారిగా ఎమ్మెల్యే ఇంట్లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. పక్కనే ఉన్న పోలీసులు వెంటనే అప్రమత్తమై బీఆర్ఎస్ కార్యకర్తలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే గాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు బీఆర్ఎస్ నేతలు నినాదాలు హోరెత్తించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వెంటనే అలర్ట్ అయిన పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఓ వైపు భారీ పోలీస్ బందోబస్తు.. మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల పోటాపోటీ ఆందోళనలతో ఎమ్మెల్యే గాంధీ ఇంటి వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా, పీఏసీ చైర్మన్ వ్యవహారంలో ఎమ్మెల్యే గాంధీ, పాడి కౌశిక్ రెడ్డి మధ్య మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. నీ ఇంటికి వస్తా అంటే నీ ఇంటికే నేను వస్తా అంటూ ఇరువురు సవాళ్లు విసురుకుని రాష్ట్ర రాజకీయాన్ని వేడెక్కించారు. చెప్పినట్లుగానే గురువారం ఎమ్మెల్యే గాంధీ అనుచరులతో కలిసి కౌశిక్ రెడ్డికి ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలోనే గాంధీ అనుచరులు, అభిమానులు కౌశిక్ రెడ్డిపై ఇంటిపై దాడి చేశారు. ఈ దాడికి నిరసనగా ఇవాళ (సెప్టెంబర్ 17) ఎమ్మెల్యే గాంధీ ఇంటిని ముట్టడించాలని కేడర్ కు బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. దీంతో ఇవాళ పెద్ద ఎత్తున గులాబీ శ్రేణులు ఎమ్మెల్యే గాంధీ ఇంటి వద్దకు వెళ్లేందుకు ప్రయత్నం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన ఎస్ఐ



**జహీరాబాద్, సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** హైదారాబాద్ కు తరలి వెలుతున్న జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, కౌశిక్ రెడ్డిల అరెస్టులను నిరసిస్తూ చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి వెలుతున్న జహీరాబాద్ బిఆర్ఎస్ నాయకులను బస్టాండులో పట్టణ ఎస్ఐ కాశీనాథ్ యాదవ్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. బిఆర్ఎస్ జహీరాబాద్ మండల స్థాయి అధ్యక్షులు తట్టు నారాయణను పోలీసులు ఆయన ఇంటి వద్ద అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మాజీ కౌన్సిలర్ నామారవికిరణ్ గుప్త, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షులు యాకూబ్, ఎస్సిసెల్ అధ్యక్షులు బండి మోహన్, మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఇప్పేపల్లి పిఏసీఎస్ చైర్మన్ మచ్చేందర్, రాకేష్, చిన్న రెడ్డి, జగదీశ్వర్, హీరు రాథోడ్ , భీమ్ రావు, శ్రీకాంత్, ముఖీమ్, షకీల్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హౌజ్ అరెస్ట్..!



**–బండోని గూడ ఆర్వో ప్లాంట్ వద్ద ఎమ్మెల్సీని అరెస్ట్ చేసి ఇంటికి తీసుకొచ్చిన పోలీసులు**

**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 13. (మన వార్త ప్రతినిధి ):**
మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డిని పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మరో ఎమ్మెల్యే అరికపూడి గాంధీల మధ్య నెలకొన్న వివాదం నేపథ్యంలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని శాంతి భద్రతల చర్యల నేపథ్యంలో ముందస్తు అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు. శుక్రవారం బండోని గూడ వద్ద ఒక వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఉన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిని పోలీసులు ఉన్నఫలంగా అదుపులోకి తీసుకున్నారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో పాటు ఆయన అనుచరులను చాలామందిని అదుపులోకి తీసుకొని మొదల్లగుడలోని ఆయన ఇంటికి తరలించారు. పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఇంటినీ ముట్టడిస్తామని బీఆర్ఎస్ సవాల్ నేపథ్యంలో పోలీసులు ఎక్కడికి అక్కడ బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ ఎంపిటిసి కాట్న మాధవి రవీందర్ కాట్నా లతా శ్రీశైలం పిఎసిఎస్ చైర్మన్ అశోక్ నరసప్పగూడ మాజీ సర్పంచ్ అశోక్ సింగల్ విండో డైరెక్టర్ నరసింహ నరసప్పగూడ ఉప సర్పంచ్ జంగిల్ కుమార్ శేఖర్ తదితరులు ఉన్నారు..

# సిపిఎం ఆధ్వర్యంలో సీతారామ్ ఏచూరి కీ నివాళి




**మహబూబ్ నగర్ జిల్లా. మహమ్మదాబాద్ .మండలం. సెప్టెంబర్ 13.( మన వార్త ప్రతినిధి ) :**
కామ్రేడ్ సీతారామ్ ఏచూరి కీ మహమ్మదాబాద్ మండలం జూలపల్లి గ్రామం లో ఘనంగా శ్రద్ధాంజలి గటించారు ఈసందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుండుమల్ల నర్సిములు మాట్లాడుతూ ఏచూరి మరణం దేశం లో కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని బూర్జువా, బూస్వామ్య వె వస్థళకు వెతిరేకంగా ప్రజాద్యమాలు నిర్మించడంలో ప్రధాన భూమిక పోసించ్చారని, దేశంలో ఉపాధిహమి చట్టం తీసుకు రావడానికి కృషి చేసారని గుర్తు చేశారు ఇలాంటి మహానేత మరణించడం తో ప్రజా ఉద్యమాలకు తీరని లోటని అన్నారు. ఏచూరి ఆశయ సాధనకు మేమంతా కృషి చేస్తామన్నారు.. ఈకార్యక్రమం లో రైతు సంగం జిల్లా సహాయ కార్యదర్శి జంబుల బాల్ రెడ్డి,నాయకులు బోయిని రాజు, పసుల అంజిలయ్య, కొత్త కేశవులు,జోగు లాలయ్య, జంటుపల్లి అంజిలయ్య, తిరుపతయ్య, రాజు, శ్రీనివాసు, నిరంజన్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నరారు...

# గజ్వేల్ అయ్యప్ప దేవాలయంలో గణపతికి అభిషేకం



**గజ్వేల్ సెప్టెంబర్ 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప దేవాలయంలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా ప్రతిరోజు గణపతికి పంచామృత అభిషేకాలు నిర్వహిస్తున్నారు శుక్రవారం అయ్యప్ప దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో గణపతికి పంచామృత అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి, బొగ్గుల సురేష్ గురు స్వామి మాట్లాడుతూ గజ్వేల్ అయ్యప్ప దేవాలయం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాధిల్లుతుందని, గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అయ్యప్ప దేవాలయంలో ప్రతిరోజు ఉదయం,సాయంత్రం గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్ ,దుర్గం స్వామి, కైలాస ప్రశాంత్, ఉమేష్, కొత్తపల్లి అంజయ్య, కూరగాయల రాంబాబు, కల్లూరి అశోక్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించాలని చంద్రశేఖర్ అధికారులకు సూచన



**జహీరాబాద్, సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిది టి అశోక్ కుమార్):** ప్రజల న్యాయబద్ధమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. జహీరాబాద్ పట్టణంలోని చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయానికి శుక్రవారం పలు గ్రామాల ప్రజలు, పార్టీ కార్యకర్తలు వచ్చి వారి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చంద్రశేఖర్ ను కోరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ అధికారులకు ఫోన్ చేసి, చిన్న చిన్న కారణాలను చూపి, ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని, వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరారు.

# సీతారాం ఏచూరి సంతాప సభ నీ కోసం కంకణబద్ధులవుతాం



**వికారాబాద్ జిల్లా. పరిగి. సెప్టెంబర్ 13. (మన వార్త ప్రతినిధి):**
కమ్యూనిస్టు యోధుడికి సీపీఎం పరిగి ఏరియా కమిటి నివాళ్లు అర్పించడం జరిగింది. శుక్రవారం పరిగి పట్టణంలో నేషనల్ హైవే రోడ్డు పై కామ్రేడ్ సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన సిపిఎం నేతలు నీ ఆశయాల సాధన కోసం కంకణబద్ధులవుతాం కామ్రేడ్, అదే మా ఆశయం, లక్ష్యం అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, బుస్స చంద్రయ్య మాట్లాడుతూ. ఆయన మరణం సీపీఎం, వామపక్షాలకేకాదు, యావత్ దేశానికే తీరని లోటని ఆయన అన్నారు. గొప్ప సైద్ధాంతిక నిబద్ధతగల నేత, మార్క్సిస్టు మేధావి, ఉత్తమ పార్లమెంటేరియన్, సామాజిక, ఆర్థిక, రాజకీయాంశాలపై అనర్గళంగా మాట్లాడిగలిగిన ఏచూరి కన్నుమూయటం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. దేశం అత్యంత సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ఆయన మరణంతో పెద్ద దిక్కును కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసింది. అనారోగ్యంతో ఢిల్లీలో కన్నుమూసినారు. భూ పోరాటాల సందర్భంగా ఆయన విలువైన సూచనలు, సలహాలనిచ్చారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పోరాటం సందర్భంగా అండగా నిలబడ్డారని అన్నారు. ఏచూరి చూపిన బాటలో పయనించటం ద్వారా ఆయన ఆశయాల సాధనకు ప్రతినబూనాలని అన్నారు.

# వినాయకుని పూజ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సవిత అనిల్ కిషోర్



**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్ లో సుభాష్ నగర్ సెంటర్ బస్తి లో వినాయకుని దర్శించుకొని సబితా అనిల్ కిషోర్ వినాయకుని పూజ చేశారు టిఆర్ఎస్ నాయకులు ముత్యాలు యాదవ్. మురళి గౌడ్. ప్రభాకర్. విగ్నేష్. గణేష్ యాదవ్. విజయ్ శేఖర్. టిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.

# చామకూర మల్లారెడ్డి హౌస్ అరెస్ట్...



**మేడ్చల్ జిల్లా సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి అంతోని :** ఉదయం బోయిన్ పల్లి లోని మల్లారెడ్డి ని గృహనిర్బంధం చేసిన పోలీసులుశేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపుడి గాంధీ ఇంట్లో బీఆర్ఎస్ పార్టీ సమావేశం పిలుపులో భాగంగా ముందస్తుగా మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ని పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు..చలో గాంధీ ఇల్లు పిలుపు లో భాగంగా బయటకు రాకుండాఅడ్డుకున్నారు. బోయిన్ పల్లి లోని మల్లారెడ్డి ఇంటి ముందు పోలీసులు మోహరించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే అని చెప్పుకుంటున్న గాంధీ ఇంటికి సమావేశం కోసం వెళ్ళటానికి ఆంక్షలు ఎందుకుపెడుతున్నారననిర్బంధాలు,ఆంక్షలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని ఈ సందర్భంగా మల్లారెడ్డి పేర్కొన్నారు .ప్రజాస్వామ్య పద్దతిలో శాంతియుత పోరాటాలు చేస్తామని, ప్రజలకు వాస్తవ పరిస్థితులు అర్థం అయ్యాయని అన్నారు.ప్రజా పాలన అంటే నిర్బంధాల అని ప్రశ్నించారు.

# మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో హౌస్అరెస్ట్ .శేరిలింగంపల్లిలో అరికేపూడి గాంధీ ఇంటి వద్ద బీఆర్ఎస్ పార్టీ మీటింగ్ పెట్టాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో తన క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని బయటకు రాకుండా అడ్డుకొని పోలీసులు.

# టీ ఎక్స్ ఆసుపత్రిలో అరుదైన మెదడు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి



**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, సెప్టెంబర్ 14, (మనవార్త)**
ఆధునిక వైద్య శాస్త్రంలో మరో ముందడుగుగా, టీ ఎక్స్ ఆసుపత్రి వైద్యులు 26 ఏళ్ల యువకుడిపై అరుదైన మరియు క్లిష్టమైన మెదడు శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ రోగి రోజుకు 5-10 సార్లు వచ్చే నిరంతర ఫోకల్ సీసర్స్ (మూర్ఛ వ్యాధి) తో బాధపడుతు ఉండేవారు. రోగికి ప్రసంగ ప్రాంతానికి సమీపంలో ఉన్న మెదడులో ట్యూమర్ ఉండటం గుర్తించారు, ఇది శస్త్రచికిత్స సమయంలో దెబ్బతింటే శాశ్వత ప్రసంగ లోపం వచ్చే ప్రమాదం ఉంది. న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల నేతృత్వంలోని వైద్య బృందం అప్రమత్తంగా 'అవేక్ క్రానియోటమీ' అనే ప్రత్యేక శస్త్రచికిత్సను ఎంచుకుంది. ఈ విధానం ముఖ్యంగా ప్రసంగ మరియు మోటార్ నియంత్రణ ప్రాంతాలకు సమీపంలో ఉన్న ట్యూమర్లను తొలగించేందుకు ఉపయోగిస్తారు. 'అవేక్ క్రానియోటమీ'లో రోగి శస్త్రచికిత్స జరుగుతున్నప్పుడు పూర్తిగా మెలుకవలో ఉంటారు, తద్వారా ప్రసంగం మరియు మోటార్ క్రియలను పరిశీలిస్తూ, పరీక్షలు చేస్తూ, శస్త్రచికిత్స కొనసాగించవచ్చు. డాక్టర్ కీర్తికర్ రెడ్డి, డాక్టర్ దీపక్ రాజు, మిస్టర్ రవీంద్ర రెడ్డి ల మేనేజ్మెంట్ బృందం సహకారంతో ఈ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయింది. న్యూరో సర్జన్ డాక్టర్ నరేశ్ కుమార్ గజ్జల మరియు టీ ఎక్స్ గ్రూప్ ఆసుపత్రుల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ వోడ్నాల మాట్లాడుతూ ట్యూమర్ పూర్తిగా తొలగించబడింది, రోగి ప్రసంగం లేదా మోటార్ విధులు ఏవీ దెబ్బతినలేదు. శస్త్రచికిత్స తర్వాత మూడు వారాల పాటు రోగికి ఎలాంటి సీజర్స్ రాలేదు, అలాగే అతను పూర్తిగా కోలుకున్నారు.

# మీ కోసం నిలబడతా ప్రభుత్వంతోనైనా కలబడతా

**–ఉదండాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంచాల్సిందే**
**–పరిహారం పెంచడానికి డబ్బు లేదంటే ఒప్పుకోను**



మహబూబ్ నగర్ జిల్లా .జడ్చర్ల, సెప్టెంబర్ 13:తాను ఎప్పుడూ ప్రజలకు అండగా నిలడతానని, అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడినైనా అవసరమైతే ప్రజల కోసం ప్రభుత్వంపై తిరగడతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రకటించారు. పాలమూరు ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచకపోతే ఒప్పుకొనే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు. ప్రాజెక్టులు కట్టే కాంట్రాక్టర్లకు నష్టమొస్తుందంటే వందల కోట్ల రుపాయలను పెంచే ప్రభుత్వం రైతులకు ఇచ్చే పరిహారాన్ని మాత్రం ఎందుకు పెంచదని ప్రశ్నించారు. ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమైయ్యేదని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉదండాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంపునకు సంబంధించిన ఫైలు విషయంగా తానే స్వయంగా ఫాలో అప్ చేస్తున్నానని తెలిపారు. పరిహారం మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేదంటే తాను ఒప్పుకొనేది లేదని స్పష్టం చేసారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తాను ఉదండాపూర్, వల్లూరుతో పాటు మిగిలిన 7 తాండాలకు చెందిన గ్రామస్తుల పక్షాన నిలబడిపోరాడుతానన్నారు. తాను అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనైనా ఈ విషయంలో అవసరమైతే ప్రభుత్వంపై తిరగబడటానికి కూడా సిద్ధమేనని ప్రకటించారు. డీజిల్ ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు చెప్తే వారికి వందల కోట్ల రుపాయలు పెంచి ఇచ్చే ప్రభుత్వం, రైతులకు నష్టం కలుగుతోందంటే వారికి ఇచ్చే పరిహారాన్ని పెంచడానికి మాత్రం ఎందుకు ముందుకురాదని అనిరుధ్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

## గణపతి పూజలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి..



**-పూజ అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు,**

**వేములవాడ, సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణంలోని,ఈగల్స్ యూత్,ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని మండపం వద్ద పీచర శ్రీనివాస రావు, ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పోతు అనిల్, వంగపెల్లి ప్రశాంత్, గాజుల నరేష్, రాజశేఖర్, దినేష్, జిలానీ,మహేష్, అనిల్, అజయ్, విష్ణు, శ్రీకాంత్ గౌడ్,సుమన్, దేవేందర్ తదితరులు.

## రుద్రంగి మండలం మానాలలో మెగా హెల్త్ క్యాంప్..



**వేములవాడ, సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రుద్రంగి మండలం మానాల గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్,రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన గ్రామ సహాయక బంధం



**గండీడ్. సెప్టెంబర్ 13. (మన వార్త ప్రతినిధి):**

గండీడ్ మండలంలో కొమ్మిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన ఏర్పుల భీమమ్మ (55) అనారోగ్యంతో మరణించారు.మృతికి సంతాపం తెలిపిన గ్రామ సహాయక బృందం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 3100/రూపాయలు ఆర్థిక సహాయన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల కాడి వెంకటయ్య నీరటి రవీందర్ కటిక వెంకటేష్ కోమటి హరికృష్ణ లెక్చరర్ ఎముక ఆంజనేయులు రాపు ఆనంద్ కుంట పెంటయ్య నల్ల కాడి వెంకటయ్య మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతి హై స్కూల్ లో నవరాత్రి ఉత్సవాలు



**కమలాపూర్ సెప్టెంబర్ 13 (మనవర్త ప్రతినిధి కళ్యాణ్)**

కమలాపూర్ మండల కేంద్రం లోని విశ్వభారతి హై స్కూల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వినాయకునికి మహా నైవేద్యం సమర్పించారు.ఇందులో భాగంగా 151 యొక్క రకాల ప్రసాదాలు సమర్పించామని విశ్వభారతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇంజపురి మధు బాబు అన్నారు. ఈ సందర్భంగా ఇంజపురి మధుబాబు మాట్లాడుతూ విశ్వ భారతి హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు గొప్ప స్థాయిలో ఉండాలని వినాయకున్ని ఈ సందర్భంగా కోరుకున్నామని ఆయన అన్నారు. కార్యక్రమం లో విశ్వ భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు రాజు ప్రవీణ్ అరుణ హరికృష్ణ, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాన్ని బహూకరించిన వీరాభిమాని..





**వేములవాడ, సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రుద్రంగి మండల కేంద్రానికి చెందిన తోకల అనిల్ అనే యువకుడు తన అభిమాన నాయకుడు, తను ఎంతగానో ఆరాధించే నాయకుడు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తన రక్తంతో చిత్రపటాన్ని చేపించి బహూకరించి తన అభిమానాన్ని చాటుకున్నాడు. కాగ యువకుడు ఆది శీనివాస్ కు చిత్రపటాన్ని బహుకరించడం పట్ల తన అభిమాన నాయకుడుకి దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన కొత్తగూడెం మున్సిపాలిటీ చైర్ పర్సన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్తా ప్రతినిధి)**

కొత్తగూడెం గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఈరోజు ఏడో రోజులో భాగంగా 1 వార్డ్, 5 వార్డ్, 6 వార్డు, లో వినాయక మండపాలు సందర్శించిన కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి వారి వెంట ఐదో వార్డ్ ఒకటో వార్డు కౌన్సిలర్ తలుగు అనిల్ విజయ్, ఈ కార్యక్రమానికి కొత్తగూడెం మునిసిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్యఅతిథిగా విచ్చేసి పూజలో పాల్గొని స్వామి వారికి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారికి వేడుకోవడం జరిగింది. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ తలుగు అనిల్. విజయ్, కో ఆప్షన్ సభ్యులు యాకూబ్ పాషా, మాజీ కౌన్సిలర్ తాంద్ర శీను, ఈదుపు శీను, జల్లి వెంకటేశ్వర్లు. మద్దెల వెంకటయ్య. గొర్రె నారాయణ. గొర్రె వినోద్ బాబు. దాసరి నరసింహారావు. గొర్రె హరి మడిపల్లి రాజేష్. శనం సాయి కిరణ్. మోక్ష ,6వార్డ్ టింకు రమేష్ శిరీష తదితర మహిళలు వార్డు ప్రజలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన మరియు అన్నదాన కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణంలోని రాజీవ్ నగర్ చెక్కపల్లి రోడ్డులో గల శ్రీ శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ప్రతి స్థాపించిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం రోజున ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని శివ గణేష్ యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి కుంకుమార్చన పాల్గొన్న మహిళలకు డ్రా ద్వారా రాజశ్రీ షాపింగ్ మాల్ వారి ఆధ్వర్యంలో చీరల బహుమతి ఇవ్వటం జరిగింది. మరియు ఈ కార్యక్రమానికి సహకరించిన భక్తులందరికీ శివ గణేష్ యూత్ వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ శివ గణేష్ యూత్ సభ్యులు పిట్టల మల్లయ్య, బత్తిని నారాయణ, గోగూరి కమలాకర్ రెడ్డి, దెబ్బేటి నవీన్, పిట్టల హరీష్, గుండెల్ని విజయ్ కుమార్, అనిల్,బత్తిని శ్రీనివాస్ గౌడ్,ఎర్ర దివాకర్,సదానందం, చంద్రగిరి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గడ్డం తిరుపతి రెడ్డి కి నివాళులు..



**-రాజన్న సిరిసిల్ల జిల్లా, కార్యవర్గ సభ్యులు, సిపిఐ కడారి రాములు ఆధ్వర్యంలో సమావేశం,**

**వేములవాడ, సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ నియోజకవర్గం,చందుర్తి మండలం,బండపెల్లి గ్రామంలో తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరుడు కామ్రేడ్ గడ్డం తిరుపతి రెడ్డి కి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు కడారి.రాములు మాట్లాడుతూ %ఎిజూఅ% పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి అశువులు బాసిన అమరవీరుల త్యాగాలను గుర్తుకు తెచ్చుకుంటు,భావి తరాలకు ఆ స్ఫూర్తిని తెలిపేందుకు,భవిష్యత్తు పోరాటాలకు ఉద్యుక్తులను చేయడానికి ఘనంగా వారి స్థూపాల వద్ద నివాళులు అర్పించడం జరుగుతోందాని అన్నారు.1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణాకు మాత్రం నిజాం నవాబు వల్ల రాలేదని 3 వేల గ్రామాలు విముక్తం చేసి,4500 మంది ప్రాణులు అర్పించారని అన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జవేణు,%ఎ.జ%.అనసూర్య,గాజులపోశెట్టి,కొకపేట శాంతక్క,కటకం మల్లేశం,గడ్డంలచ్చిరెడ్డి,కుమ్మరి చిరంజీవి,కుమ్మరి సాయి,కోసారపు ప్రభాకర్,కోరేపు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం..



**-నేడు ప్రారంభించిన రూరల్ మండల బిజెపి అధ్యక్షుడు జక్కుల తిరుపతి,**

**వేములవాడ, సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి రూలర్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండల బిజెపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రూరల్ మండల పార్టీ అధ్యక్షులు జక్కుల తిరుపతి పార్టీ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అయిన బిజెపిలో చేరి శక్తివంతమైన శత్రు దుర్భేద్యమైన దేశంగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి మద్దతు తెలపాలని,ముఖ్యంగా భారతదేశ యువత బిజెపిలో చేరే విధంగా రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని,ఈనెల 25వ తేదీ లోపు రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ రూరల్ మండలం అత్యధిక సభ్యత్వం నమోదు చేయించి మండలాన్ని జిల్లాలోనే అగ్రగామిగా నిలపాలని,కాబట్టిమండలంలోని ప్రతి భూత్ అధ్యక్షుడు,వివిధ మోర్చాల నాయకులు సీనియర్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు,కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చెట్టిపల్లి రవికిషోర్ బూరుపల్లి పరామేష్ మండల కార్యదర్శి గొపు ప్రవీణ్ మంద రాజేందర్ మోర్చాల అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేష్ గుడిసే రమేష్ శక్తి కేంద్రం ఇంచార్జ్ సమోజీ గౌతమ్ బూత్ అధ్యక్షులు తోట శేఖర్ మాజీ ఉపసర్పంచ్ తిరుపతి ఏడు మ్యకల మధుకర్ తదితరులు ఉన్నారు

## మహిళా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్. సెప్టెంబర్.13 (మన వార్త ప్రతినిధి )**

మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ కార్యక్రమం ప30 వేల రూపాయల తో అందించి పేద ప్రజలకు, మహిళల కు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు నాడు బీజం వేసింది అని, ఇప్పుడు అదే కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్దిదారులకు 1,00116 రూపాయల ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం మహబూబ్ నగర్ అర్బన్ కు చెందిన 1008 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అని. మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఎన్ని ఆటంకాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం మహిళలకు అందించే సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి ఆర్థిక వ్యవస్థ ను చిన్నాభిన్నం చేసిందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏ సంక్షేమ పథకాలను ఆపకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తూ పేదల మోములో సంతోషం చూస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహిళలచే ఘనంగా కుంకుమార్చన



**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం రోజున ఘనంగా కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి పట్టణ ఆర్యవైశ్య మహిళలు ఈ పూజ కార్యక్రమం లో అత్యధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం పట్టణ ఆర్యవైశ్య మహిళలు మాట్లాడుతూ ఈరోజు కుంకుమార్చన లో పూజలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని మరియు ఆదివారం రోజున మహాగణపతి మహా పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తారని ఈ కార్యక్రమానికి పట్టణ ఆర్యవైశ్య మహిళలు మరియు పరిసరాల ఆర్యవైశ్య మహిళలు అత్యధికంగా సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పట్టణ ఆర్యవైశ్య మహిళలు కోరడం జరిగింది.

## ప్రజలంతా సుఖసంతోశాలతో ఉండాలి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి )**
కొత్తగూడెం సకల విఘ్నాలు తొలగించే ఆ గణనాధుడి చల్లని దీవెనలు, కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని టీపీసీసీ సీతారాములు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి 27, 28, 29 వార్డుల్లో కొలువై పూజలందుకుటున్న ఏకదంతుడిని దర్శించి పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సీతారాములును శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొబ్బల వెంకట్, వినాయక మండప కమిటీ నిర్వాహకులు, స్థానిక భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**వేములవాడ పట్టణంలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం రోజున కుంకుమ అర్చన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేనికింది అశోక్, కార్యనిర్వహక అధ్యక్షులు కొత్త అనిల్, ప్రధాన కార్యదర్శులు నరాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కోశాధికారి సత్యనారాయణ, కన్వీనర్లు కటకం అశోక్, మద్ది సత్యనారాయణ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్ మరియు ఆర్యవైశ్య సత్రం ఫుడ్ కమిటీ అధ్యక్షులు బుస దశరథం మరియు అభ్యుదయ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి అందరూ పాల్గొనడం జరిగింది.

## జమ్మికుంటలో ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**జమ్మికుంట , సెప్టెంబర్13( మన వార్త ప్రతినిధి )**
జమ్మికుంట పట్టణంలో భాగంగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి 50 సంవత్సరాలుగా ఉద్యమమే ఊపిరిగా పోరాటాలు చేస్తూ బీసీల కోసం సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు ఫీజు రిబర్స్మెంట్, స్కాలర్షిప్ కోసం నిత్యం బీసీల అభివృద్ధికి పోరాడే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య 70 వ జన్మదినం సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంగిలే రామారావు స్థానిక డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకుంటున్నాను అన్నారు. బీసీ ల కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎండి సలీం పాషా ,కుమార్ ,సునీల్ ,యుగేందర్ ఇతరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లను టీబీ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం



**-హన్మాజీపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందికి నివారణపై అవగాహన**

**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
సిరిసిల్లను టీబీ రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యమని టీబీ అలెర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారి దండు బోయిన శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నివారణ పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో 26% కేసులు ఇండియాలో నమోదు అవుతున్నాయని, దీని ద్వారా ప్రతి ఏడాది 3, 50 లక్షల మంది చనిపోతున్నారని వివరించారు. టీబీ అనే మహమ్మారని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఐదు జిల్లాలను ఎంపిక చేసిందని అందులో సిరిసిల్ల జిల్లా కుడా ఒకటని అన్నారు. అయితే టీబీ బారిన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టీబీ చాంపియన్ గా గుర్తించి వారికి శిక్షణ నిర్వహించి వారి ద్వారా వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ టిబి ఆఫీసర్ డాక్టర్ దివ్య శ్రీ, సూపర్వైజర్ గంగమరాజు, ఎమ్మెల్ హెచ్పి సుజాత, ఏఎన్ఎం విజయ లక్ష్మి, సరస్వతి, ఆశ వర్కర్లు గౌతమి, ప్రవళిక, మార్త, మాధురి ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## స్కాలర్షిప్ పరీక్షలో సత్తా చాటిన శ్రీకర్ రెడ్డి...



**కరీంనగర్,సెప్టెంబర్13(మనవార్త ప్రతినిధి )**
కరీంనగర్ పట్టణంలో అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో రూపొందిచబడిన అక్షర ఇంటర్నేషనల్ స్కూల్స్ యాజమాన్యం విద్యార్థులలో దాగియున్న మేధా సంపత్తిని వెలికి తీయడంలో కొత్త ఒరవడి ని సృష్టిస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించబడిన అక్షర మెరిట్ ఎక్సలెన్స్ ఎగ్జామ్ లో అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ కరీంనగర్ బ్రాంచ్ లో ఐదవ తరగతి చదువుతున్న ఎర్రం శ్రీకర్ రెడ్డి ప్రతిభ కనపరిచి 50% ఫీజు రాయితీకి అర్హత పొందాడు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీ విజయ భారతి మాట్లాడుతూ ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తూ విద్యార్థుల మనో వికాసానికి తోడ్పడుతున్న చైర్మన్ జగన్మోహన్ రావు కి మరియు యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఇలాంటి అవకాశాలను తల్లిదండ్రులు మరియు విద్యార్థులు సద్వినియోగం చేస్కుకోవాలని తెలియచేసారు. మరియు విద్యార్థి శ్రీకర్ రెడ్డి ని అతని తల్లిదండ్రులను అభినందిస్తూ సత్కరించారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13( మన వార్తా ప్రతినిధి )**కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభలో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ సీపీఎం మండల కమిటీ అమరజీవి కామ్రేడు అఖిల భారత ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ సుజాతనగర్ చింతలపూడి సత్యం భవన్ సిపిఎం పార్టీ ఆఫీసులో వీర్ల రమేష్ అధ్యక్షతన జరిగింది ఈ సంతాప సభలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ కున్సోత్ ధర్మ గారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం ప్రపంచ కమ్యూనిస్టు పార్టీకి తీరనిలోటని ఆయన చిన్న వయసులోనే కమ్యూనిస్టు భావాల పట్టా ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం లో చురుకైన పాత్ర పోషించి ఆనాటి ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా జైలు జీవితం అనుభవించి కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టులో ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి స్థాయికి అంచలంచలుగా ఎదిగినటువంటి మన తెలుగు ముద్దుబిడ్డ కామ్రేడ్ ఏచూరి గారిని ప్రస్తుత పాలకవర్గాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో పనిచేయటమే కామ్రేడ్ సీతారాం ఏచూరి గారికి ఇచ్చే ఘనమైన నివాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ కొండ కృష్ణ బచ్చలికూర శ్రీను నల్లగోపు పుల్లయ్య ఉడుగుల శ్రీకాంత్ బాలు వెంకటేశ్వర్లు భూక్యా శంకర్ వీర్ల సత్యం బాణోత్ జోదిరాం చల్లా ఏడు కొండలు చింతల శ్రీను సట్టు తిరుపాలు చింతలపూడి కృష్ణ చింతలపూడి సాయి సిరిసిరి మురళి సిరిసిరి భాస్కర్ కోలాహలం శ్రీధర్ రాజు కొమరె రెడ్డి రాసాల హనుమంతు కొమపల్లి అయిలయ్య లిక్కి నాగరాజు చిమట వెంకటేష్ నల్లగొర్ల రమేష్ చేతుల సుందర్ నల్లగొర్ల వేణు చప్పిడి నర్సింహరావు పగడాల వెంకటేశ్వర్లు ఏర్పుల వీరబాబు వీర్ల ముత్తయ్య కుంచం శ్రీను వెంకట రాజు రాంబాబు జగన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున గణపతి మహా పూజ కార్యక్రమం



**వేములవాడ సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలోని పట్టణ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టాపించిన వినాయకుడి మండపం వద్ద ఆదివారం రోజున సాయంత్రం మహాగణపతి మహా పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నామని ఇట్టి కార్యక్రమానికి పట్టణ ఆర్యవైశ్య సోదర సోదరీమణులు మరియు పరిసరాల ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ ఇట్టి మహాగణపతి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యగలరు అని పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు అభ్యుదయ సంఘాల తరపున తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేనికింది అశోక్, కార్యనిర్వాహక అధ్యక్షులు కొత్త అనిల్ , ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, కన్వీనర్లు అశోక్, సత్యనారాయణ, మరియు అభ్యుదయ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోశాధికారి అందరూ పాల్గొనడం జరిగింది.

## బోడుప్పల్ కార్పొరేషన్ పలుకాలనీలలో నేడు విద్యుత్ నిలిపివేత



**మేడిపల్లి, సెప్టెంబర్ 13, మన వార్త**
విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా 14వ తారీఖు శనివారం రోజున పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. సాయి నగర్ ఫీడర్ లోని ఆర్ఎన్ఎస్ కాలనీ, ఆర్ ఎన్ ఎస్ డ్రీమ్ హెూమ్స్, ఆర్ఎన్ఎస్ పేస్ 3, అమ్మసాని వెంకట్ రెడ్డి కాలనీ, పద్మావతి కాలనీ, టెలిఫోన్ కాలనీ, బృందావన్ కాలనీ, బచ్ పన్ స్కూల్ ప్రాంతాలలో ఉదయం 10:00 నుండి 11:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, మధ్యాహ్నం 3.00 నుండి 4.30 గంటల వరకు అయ్యప్ప స్వామి టెంపుల్ ఫీడర్ లోని బాలాజీ హిల్స్, ఈస్ట్ బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రజలు సహకరించవలసిందిగా విద్యుత్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## శాంతియుత వాతావరణం లో వినాయక నిమజ్జనం జరపాలి



**-వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ రూరల్ మండలంలో వినాయక నిమజ్జనాన్ని శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని వేములవాడ రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం వేములవాడ పట్టణం లోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో వేములవాడ రూరల్ మండలం కి చెందిన వినాయక మండపాల నిర్వాహకులతో రూరల్ ఎస్ ఐ మారుతీ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించగా, వేములవాడ రూరల్ తహసీల్దార్.సుజాత,ఎంపి డి ఓ. శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ అనిల్ కుమార్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు,ఈ సందర్భంగా సమావేశం ని ఉద్దేశించి వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 16 గ్రామాల్లో మొత్తం 96 వినాయకులని ఆన్లైన్లో నమోదు చేసుకోవడం జరిగినదని, అట్టి అన్ని వినాయకులను జియో ట్యాగింగ్ చేసి ప్రతిరోజు బ్లూ కోల్ట్స్ మరియు పెట్రో కార్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని వినాయక మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ఉండడానికి అగ్నిమాపక నిరోధ వస్తువులు పెట్టాలని వినాయకుల సంరక్షణ కొరకు ప్రతి ఒక్కరు సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈ నెల 15 16 తేదీలలో ఎక్కువ మొత్తంలో వినాయకుల నిమజ్జనం ఉన్నదని ఈ రోజులలో నిమజ్జనం చేసేవారు వినాయకుడిని వాహనంలో ఎక్కించేటప్పుడు, చెరువులో నిమజ్జనం చేసేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని లేనిచో ప్రమాదాలు జరగడానికి అవకాశాలున్నాయని ఆయన పేర్కొన్నారు వినాయక నిమజ్జన సమయంలో మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు చెరువు వద్ద జాగ్రత్తలు వహించి దూరంగా ఉండాలని, పెద్ద పెద్ద వినాయకులు ఉన్నవారు ముందు రోజే రూట్ ను చూసుకొని ఆ రూట్ ప్రకారమే వెళ్లాలని, వినాయక శోభాయాత్రకు ఎలాంటి ఆటంకం కలిగినా వెంటనే డయల్ 100 కు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు. వినాయక మండపాల వద్ద మద్యం సేవించి ఆగడాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రూరల్ సి ఐ తెలిపారు.

# నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలి



**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 13,( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
ఈ నెల 17 వ తేదీన సిరిసిల్లలో నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల కేంద్రంలో నిమజ్జనోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు సిరిసిల్ల మానేరు తీరంలో చేస్తుండగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆయా శాఖల అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. భక్తి శ్రద్ధలతో వినాయక నిమజ్జన ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు నిచ్చారు.హో వేడుకలకు ప్రభుత్వం సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అధికారుల సూచనలు మండపాల నిర్వాహకులు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు పాటించి, సహకరించాలని కోరారు. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు. పోలీస్ శాఖ నిబంధన మేరకు సౌండ్ బాక్స్ లు పెట్టుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, వేడుకలు విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మున్సిపల్, సెస్, మత్స్య, పోలీస్ తదితర శాఖల ఆధ్వర్యంలో చేపట్టే ఏర్పాట్లపై చర్చించారు. కావాల్సిన క్రేన్స్, జేసీబీలు, విద్యుత్ దీపాలు, నీటి సదుపాయం కల్పించాలని కమిషనర్ ను ఆదేశించారు. అన్ని మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా నిర్ణీత సమయానికి తరలించి, సహకరించాలని కోరారు. మత్స్య శాఖ, అగ్ని మాపక శాఖలు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని విప్ సూచించారు.జిల్లాలో మొత్తం 2200 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 400.

# గణేష్ మండపాల వద్ద కుంకుమార్చన పూజలు



**శంకరపట్నం,సెప్టెంబర్ 13(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని విగ్నేశ్వర వాటర్ ప్లాంట్ యూత్ ఆధ్వర్యంలో మరియు బస్టాండ్ వద్ద గణపతి మండపాలలో కుంకుమార్చన పూజలు ఘనంగా జరిగాయి. అనంతరం సాయంత్రం దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. వినాయకుని సన్నిధిలో భక్తిశ్రద్ధలతో మహిళలు కుంకుమార్చన పూజతో గణనాధునికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మంగళ హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలంతా స్వామి వారి సన్నిధిలో ఒకరికొకరు పసుపు కుంకుమలు వాయనంగా ఇచ్చి పుచ్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో బాగుండాలని గణనాథున్ని ఆరాధించారు. వివిధ గ్రామాలలో అన్నప్రసాదాలు నిర్వహించారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,13,(మన వార్త)**
ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ చింతల్ వాసులు నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,13,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ ఆదర్శ్ నగర్ లో విజయ గణపతి యువజన సంఘం వారు మరియు శ్రీ ఏకదంత యువజన సంఘం వారు నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 127 డివిజన్ అధ్యక్షులు పెరిక శివ, శంకరయ్య, భాస్కర్ రెడ్డి, తైలం శ్రీనివాస్, గురువా రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్,వెంకటేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్,సెప్టెంబర్,13,(మన వార్త)**
ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ లోని అపురూప కాలనీ లో నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, నాగి రెడ్డి, జగదీష్, బాలాజీ, కరణ్ , రాజు చరీ, చంద్రశేఖర్, రాజశేఖర్, గౌడ్, తులసి మరియు కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన రాజన్న ఆలయ ఉద్యోగులు



**వేములవాడ సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
రాజన్న ఆలయంలో రికార్డ్ అసిస్టెంట్ లు గా విధులు నిర్వహిస్తున్న నరాల రాజు,పోల్సాని రాజు ,రాకేష్ ,గుడిపల్లి రమణ,మేకల వెంకటేష్ ,కనకదుర్గ లకు జూనియర్ అసిస్టెంట్ గా ఈ రోజు ఆలయ ఈఓ కె.వినోద్ రెడ్డి చేతుల మీదుగా పదోన్నతి ఉత్తర్వులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏ ఈ ఓ లు శ్రవణ్ ,శ్రీనివాస్ లతో పాటుగా ,పర్యవేక్షకులు పూజిత , కూరగాయల శ్రీనివాస్, పురాణంహౌవంశీహౌఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఏసీపీ పురుషోత్తం రెడ్డి




**గజ్వేల్ సెప్టెంబర్ 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఒకటవ వార్డులో గల హరిజన వాడ లోని ఎంపీపీఎస్ లో శుక్రవారం జరిగిన క్రమశిక్షణ వ్యక్తిత్వ వికాసం అనే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి, సిఐ సైదా,13 వ వార్డ్ కౌన్సిలర్ షహనాజ్ సమీర్, కాంప్లెక్స్ హెచ్ఎమ్ శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఆవరణ ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, విద్యార్థులు చాలా క్రమశిక్షణతో ఉన్నారని అన్నారు. పాఠశాలను అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న ఉపాధ్యాయులను అభినందించారు, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు అనుకూలంగా ఉండి పాఠశాల అభివృద్ధిలో పాల్పంచుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థిని విద్యార్థులకు కావలసిన టై, బెల్ట్, నోట్బుక్స్ పంపిణీ చేసిన దాతలను అభినందించారు. రాబోవు రోజుల్లో పోలీసు వారి పూర్తి సహాయం పాఠశాలకు ఉంటుందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు రజిత, కైరున్నిసా, ఏఏపిసి ఛైర్మన్ రేణుక, సీఆర్ పిలు స్రవంతి, చంద్రశేఖర్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# పోచమ్మ డాక్యుమెంట్ రైటర్స్ షాప్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...



**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పోచమ్మ డాక్యుమెంట్ రైటర్స్ షాప్ ను శుక్రవారం ప్రభుత్వ విప్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అభి గౌడ్, అనిల్ పటేల్ ను ఆది శ్రీనివాస్ అభినందించారు. యువకులు తమ సొంత ఉపాధిని సృష్టించుకోవడంలో ముందు ఉండడమే కాకుండా నలుగురికి ఉపాధి కల్పించే విధంగా పనిచేయాలని సూచించారు. షాప్ దినదినాభివృద్ధి చెంది ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# బహుమతుల ప్రధానోత్సవం లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ అర్బన్ మండల పరిధిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్, కోకో, కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని బహుమతులను ప్రధానం చేశారు.. ఈ కార్యక్రమంలో సంఘ స్వామి యాదవ్,పుల్కం రాజు, కనికరపు రాకేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయునికి ఉపాధ్యాయులు తదితురైలు పాల్గొన్నారు

# గౌతమబుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దాం....




**మహబూబ్ నగర్. సెప్టెంబర్ 13. (మన వార్త ప్రతినిధి ):**
గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్వాడ మండలం లోని బుద్దారం గ్రామం లోని ప్రభుత్వ యుపిఎస్ పాఠశాల కు “బుద్ధాస్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ “ వారి సౌజన్యంతో 40 డబుల్ డెస్క్ బెంచీ లను పాఠశాలకు అందజేశారు. అంతకు ముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు చెప్పిన ఐదు సూత్రాలను అందరూ పాటించాలని ఆయన కోరారు. పాఠశాల కు డ్యుయల్ డిస్క్ బెంచీలు ఇచ్చిన “బుద్ధాస్ లైట్ ఇంటర్నేషనల్ అసోసియేషన్” వారికి ధన్యవాదాలు తెలిపారు. పిల్లలకి విద్య అనేది చాలా ముఖ్యం అని, మన గ్రామం లోని పాఠశాలను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ పాఠశాల లో మౌలిక వసతుల కల్పనకు పది లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, పాఠశాల ప్రారంభోత్సవం రోజే విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్స్ అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. పంట పొలాలకు నీరు ఎంత ముఖ్యమో , గ్రామానికి రోడ్డు ఎంత అవసరమో అంతకంటే ముఖ్యం మన ఊర్లో చదువుతున్న విద్యార్థులకు చదువు అందడం అంతకంటే ముఖ్యం అని ఆయన స్పష్టం చేశారు. కావున మనం మన గ్రామంలోని పాఠశాల ను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు ఉపాక , ఎమ్మార్వో కిష్టా నాయక్ , ఎంపీడీవో యశోద, రాజారావు, మహేందర్, బుద్దారం సుధాకర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, , లక్ష్మణ్ యాదవ్, కృష్ణయ్య యాదవ్, నవనీత, వెంకటాద్రి, %ఎశ్రీఖు% సభ్యులు ప్రవీణ్ , నాగయ్య పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పురాతన బావిలి పునః నిర్మాణం



**-60 ఏళ్ల చరిత్ర కలిగిన బావి**
**-వినియోగంలోకి తెస్తున్న ఆలయ చైర్మన్ సంపేట గంగరాజు**
**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
చారిత్రక కట్టడాల్లో ఆలయాల తర్వాత అత్యంత ప్రాధాన్యం అతి పురాతన బావులు వివరాల్లోకి వెళితే వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామం శ్రీ వెంకటేశ్వర ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి అతి పురాతనమైన బావి నాటి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడంతోపాటు ఆలయం ముందు పుణ్యతీర్థంగా వెలుగొందిన బావి ఈ బావికి దాదాపు 60 ఏళ్ల చరిత్ర కలిగిన బావి ఇది మొత్తం రాతితో డాంగ్ సున్నం తో నిర్మించినటువంటి పురాతనమైన బావి పూర్వం శ్రీ వేంకటేశ్వరుని ఆలయం ముందు ఉన్న ఈ బావి నీళ్లు తాగిన స్నానము ఆచరించిన ఏ బాధలు రోగాలు దరి చేరవని నానుడి నమ్మకంగా ఉండేదని పెద్దలు చెప్తున్నారు కాగా కాలక్రమేనా బావిని పట్టించుకోకపోవడంతో మరుగున పడింది ఇప్పుడున్న శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ సంపేట గంగరాజు అతి పురాతనమైన బావి దాని విశిష్టతను తెలుసుకొని భక్తులకు అందుబాటులో ఉండే విధంగా బావి పునః నిర్మాణం పనులు చేపట్టారు ఇట్టి నిర్మాణ పనుల్లో గ్రామ ప్రజలు యువకులు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడా పోటీలలో విద్యోదయ విద్యార్థులు విజయ కేతనం..



**జమ్మికుంట, సెప్టెంబర్ ( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి పోటీలలో విద్యోదయ పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు.అండర్ 14, అండర్ 17 పాఠశాల మండల స్థాయి పోటీలలో విద్యోదయ విద్యార్థులు సాధించిన విజయాలు 200 మీటర్ల పరుగు పందెం (అండర్ 14 ) ప్రథమ స్థానం కే. సాత్విక్ , 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 14 ) ప్రథమ స్థానం ఎం. హేమంత్, 400 మీటర్ల పరుగు పందెం (అండర్ 17) ప్రథమ స్థానం డి. శ్యాంసుందర్ , షాట్ పుట్ (అండర్ 17) ప్రథమ స్థానం ఎం సిద్దార్థ, లాంగ్ జంప్ (అండర్ 17) ద్వితీయ స్థానం ఎం నవదీప్, డిస్క్ త్రో (అండర్ 17) ద్వితీయ స్థానం ఎ.సింధూజ,కబడ్డీ (అండర్ 14) ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. మొత్తం ఎనిమిది స్థానాలు కాగా అందులో ఐదు ప్రథమ స్థానాలు, మూడు ద్వితీయ స్థానాలు విద్యోదయ విద్యార్థులు సొంతం చేసుకున్నారు. ఈ విద్యార్థులందరినీ పాఠశాల కరస్పాండెంట్ యేబూషి రామస్వామి, డైరెక్టర్ యేబూషి జ్యోతి, డైరెక్టర్ యేబూషి ఆర్యన్ కౌశిక్, అకాడమిక్ డైరెక్టర్ యేబూషి మహాలక్ష్మి విద్యార్థులందరినీ అభినందించారు. ఇక ముందు కూడా ఇలాంటి విజయాలను సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు.

# గురుకుల విద్యార్థుల ప్రభంజనం..



**వీణవంక,సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):**
అత్యుత్తమ ప్రతిభ కనపరచిన మహత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన గురుకుల పాఠశాల (బాలుర) వీణవంక లో కేటెడ్ హుజురాబాద్ విద్యార్థులు. అండర్-17 మరియు అండర్-14 విభాగంలో మండల స్థాయి ఆటల పోటీలో 8 బంగారు పతకాలు సాధించారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ ,100 మీటర్ల, పరుగులో మరియు షార్ట్ పుట్ విభాగం లో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రిన్సిపల్ ఎం సంపత్ మాట్లాడుతూ క్రీడలతో పాటు చదువులలో కూడా ముందంజలో ఉండాలని ప్రోత్సహించారు. వీరిని ఇంతటి ఘనవిజయానికి తోడ్పడునటువంటి పి ఈ టి భరత్ కుమార్ ను పాఠశాల సిబ్బంది అభినందించారు.

# మా భూమి మాకు ఇప్పించండి

**-ఎంపీ రఘురాంరెడ్డి నీ వేడుకున్న వృద్ధా దంపతులు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం హేమచంద్రపురం గ్రామంతమ భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అధికారులకు చెప్పి తమకు న్యాయం చేయాలనీ కోరుతూ యల్లావుల సీతారాములు పార్లమెంట్ సభ్యులు రఘు రాంరెడ్డి ని కలిశారు. రెవిన్యూ రికార్డుల్లో వారసత్వంగా తమ పేరిట ఉన్న భూమిని కొందరు తమ పేరిట దక్కించుకోవాలని చూస్తున్నారని, దీనిపై ఇప్పటికి పలువురు అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం దక్కలేదని వయో భారంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు చెప్పి సత్వర పరిష్కారం చేపించమని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డికి లక్ష్మిదేవిపల్లి మండలానికి చెందిన రైతు యల్లావుల సీతారాములు వినతిపత్రం అందించారు. సమస్య పరిష్కారం కోసం అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని, కలెక్టరేట్ నిర్ణయం కోసం వేచి చూస్తున్నామని తమకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన ఎంపీ ని కోరారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు.

# గణేష్ నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్...



**రుద్రంగి (రాజన్న సిరిసిల్ల జిల్లా ) మన వార్త:**
గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎస్ ఆర్ ఆర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో, మహాలక్ష్మి యూత్ ఆధ్వర్యంలోన మహాలక్ష్మి వీధిలో, ,సర్వేజన గణేష్ మండలి ఆధ్వర్యంలోన ఇందిరా చౌక్ వద్ద, శ్రీ సాయి నగర్ కాలనీలో, రామకృష్ణ రావు పల్లె వీధి, వడ్డెర కాలనీ,పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ దేవాలయంలో నెలకొల్పిన గణనాథున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రజలంతా శాంతి సౌభ్రాతృత్వాలు వెల్లి విరిసేలా,ఆనందంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించినా వాటిని వినాయకుని దీవెనలతో అధిగమిస్తూ, సకల జన సంక్షేమమే లక్ష్యంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని అన్నారు. తలపెట్టిన కార్యాలు నిర్విఘ్నంగా కొనసాగేలా, సుఖ శాంతులతో జీవించేలా, వేములవాడ నియోజకవర్గ ప్రజలందరికీ ఆ ఏకదంతుని దీవెనలు అందాలన్నారు.

# 24 గంటల్లో దొంగ అరెస్టు




**గంభీరావుపేట సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి**
తేదీ 12-09-2024 రోజున నర్మల గ్రామానికి చెందిన పురం గోవర్ధన్ రావు తన ఇంటిలో ఎవరు గుర్తు తెలియని దొంగలు చొరబడి తమ బీరువా నుండి 66 గ్రాముల బంగారు హారం దొంగలించినారని గంభీరావుపేట పోలీస్టేషన్లో ఫిర్యాదు చేసినారు వెంటనే రంగంలోకి దిగిన గంభీరావుపేట ఎస్సై బి రామ్మోహన్ మరియు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి 24 గంటల్లో అట్టి దొంగతనానికి పాల్పడిన కర్రోళ్ల నరసింహులు ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి బంగారు గొలుసు స్వాదీనం చేసుకున్నారు, ఇట్టి సందర్భంగా గంభీరావుపేట్ పోలీస్ సిబ్బందిని ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ అభినందించినారు.

# పంచాయితీ కార్యాలయాలలో ఓటర్ల జాబిత ప్రచురణ..



**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):**
2 వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ముసాయిదా ఓటర్ల జాబితాలను అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ప్రచురణలు అందుబాటులో ఉన్నాయని జమ్మికుంట ఎంపిడిఓ భీమేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జమ్మికుంట మండలంలో రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం 20 గ్రామ పంచాయితీ లలో 2 వ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికల కోసం ముసాయిదా ఓటర్ల జాబితాలను అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలలో ప్రచురణ చేయడం జరిగినదని, ఈ ఓటర్ల జాబితలలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 21 వ తేదీ లోపు గ్రామ పంచాయితీ కార్యాలయం లో గాని, లేదా మండల పరిషత్ కార్యాలయం జమ్మికుంట నందు గాని దరఖాస్తు చేసుకోవచ్చుని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలను పరిష్కారం కోసం జిల్లా పంచాయితీ అధికారి వారికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

# మొలంగూర్ విద్యార్థినికి బంగారు పథకం




**శంకరపట్నం,సెప్టెంబర్ 13 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గాజుల కుమార్ గౌడ్- పద్మ ల కూతురు సహస్ర గౌడ్ ఆదిలాబాద్ జిల్లాలో స్పోర్ట్స్ స్కూల్ లో 9వ తరగతి చదువుతుంది. ఇటీవల చెన్నై సౌత్ ఇండియా జూడో ఛాంపియన్ షిప్ పోటీల్లో బంగారు పతకం గెలుచుకుంది. ఈ సందర్భంగా విద్యార్థిని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# శ్యామల'లో అక్రమ నిర్మాణాల గుర్తింపు ప్రక్రియ ప్రారంభం



**హసన్ పర్తి సెప్టెంబర్ 13(మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** హసన్ పర్తి మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారం గ్రామంలోని శ్యామల చెరువులోని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో అక్రమ కట్టడాల గుర్తింపు ప్రక్రియ మొదలైంది. కాకతీయ యూనివర్సిటీ పోలీస్ ల సహకారంతో అధికారులు అక్రమ కట్టడాల గుర్తింపు ప్రక్రియ చేపట్టారు. నీటి పారుదల శాఖ, రెవిన్యూ శాఖల అధికారులు చేసిన జాయింట్ సర్వేలో శుక్రవారం వరకు 20 శాశ్వత గృహాలు ఉన్నాయని వాటి వివరాలు మున్సిపల్ అధికారులకు అందించినట్లు అధికారులు తెలిపారు. మిగిలిన వాటిని రెండు రోజుల్లో గుర్తించి మున్సిపల్ అధికారులకు పూర్తి నివేదిక అందిస్తామని రెవిన్యూ, నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారికి తొందరలోనే నోటీసులు ఇచ్చి కూల్చివేతలు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఫాజిల్, మండల్ సర్వేయర్ సుజాత, ఇరిగేషన్ ఎఇ శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం ఏచూరి ఘన నివాళులు అర్పించిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్తా ప్రతినిధి)**
సుజాతనగర్ సిపిఎం పార్టీ ఆఫీసు నందు సిపిఎం జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి ఘన నివాళులు అర్పించిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ బత్తుల కేశవరావు చింతలపూడి కృష్ణ వీర్ల రమేష్ భానోత్ వీరు భూక్య శంకర్ పాల్గొని నివాళులర్పించడం జరిగింది

# తెలంగాణ వర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో డాక్టరేట్ ప్రధానం



**గంభీరావుపేట సెప్టెంబర్13 మన వార్త ప్రతినిధి**
తెలంగాణ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగం పరిశోధక విద్యార్థి వేముల కాషా గౌడ్ డాక్టర్ ప్రొఫెసర్ కే రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో సహకార సంఘాల సమస్యలు, రాజన్న సిరిసిల్ల భవిష్యత్తు అవకాశాలు అనే అంశంపై పరిశోధన జరిపారు. శుక్రవారం బహిరంగ మౌఖిక పరీక్షకు ఎక్సటర్నల్ ఎగ్జామినల్ ఆచార్య బి సుధాకర్ రెడ్డి ఐ సి ఎస్ ఎస్ ఆర్ చైర్మన్ ఉస్మానియా విశ్వవిద్యాలయం హాజరై పరిశోధన సిద్ధాంత గ్రంథం పై విస్తృతమైన, విపులమైన సమగ్రమైన ప్రశ్నలు లేవనెత్తినారు. ఎక్సటర్నల్ ఎగ్జామినర్ అడిగిన అన్ని ప్రశ్నలకు పరిశోధక విద్యార్థి వేముల కాషా గౌడ్ సాపేక్షమైన ఉదాహరణలతో సమాధానాలు ఇవ్వడంతో ఎక్సటర్నల్ ఎగ్జామినర్ పరిశోధన గ్రంథం పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభరావుపేట మండలం శ్రీ గాధ గ్రామానికి చెందిన వేముల కాషా గౌడ్ కామారెడ్డి జిల్లాలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తూ కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని కృషి పట్టుదలతో ఆయన డాక్టరేట్ ప్రధానం పొందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ పున్నయ్య డాక్టర్ పాత నాగరాజు డాక్టర్ టీ.సంపత్ డాక్టర్ ఎన్ స్వప్న మరియు ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ సిబ్బంది పరిశోధక విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు



**-సామూహిక వాసవి పారాయణం, కుంకుమార్చన**

**గజ్వేల్ సెప్టెంబర్ 13(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ భరత్ నగర్ కాలనీ సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి మండపంలో ఘనంగా గణపతి నవరాత్రి వేడుకలు నిర్వహిస్తున్నారు అందులో భాగంగా శుక్రవారం మహిళా మణుల ఆధ్వర్యంలో సామూహిక వాసవి కన్యకాపరమేశ్వరి పారాయణం, కుంకుమ అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్న ప్రసాదం అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ శిరీష రాజు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్యగారి శేఖర్, మాట్లాడుతూ అందరికీ గణపతి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు, గణపతిని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని, సిరి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి మండపంలో నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారని ప్రతిరోజు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు భక్తి కార్యక్రమాలు, మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# అన్ని రైతు వేదికల్లో రుణమాఫీ దరఖాస్తులు తీసుకోవాలి రైతు సంఘం నాయకులు




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్తా ప్రతినిధి)**
దరఖాస్తు తీసుకునే సెంటర్ ఒక్కటే పరేషాన్ లో రైతులు ప్రతి రైతు కేంద్రం వద్ద దరఖాస్తులు తీసుకోవాలి, పనులు మానుకొని మండల కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో అవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతూ రైతు పెట్టుబడులు పెట్టలేక బ్యాంకు చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారు కొందరికి రుణమాఫీ రావడంతో మిగతా వారు లబోదిబోమంటున్నారు అర్హుల పేరిట అందరిని ప్రభుత్వం మోసం చేసింది రైతులు ప్రజలు ప్రభుత్వంపై నిరసనలు వ్యక్తం చేస్తున్నారు ఎక్కడ చూసినా రైతులు జిరాక్స్ సెంటర్లో వైపు పరుగు లేడుతున్నారు మండల కేంద్రాలకు చేరుకొని ప్రభుత్వం ఇచ్చిన అవకాశం నైనా సద్వినియోగ పరుచు కొని రుణమాఫీ పొందుదామని రైతులు శ్రమిస్తూ తిరుగుతున్నారు మండలంలో రైతు రుణమాఫీ రానటువంటి రైతులందరూ దరఖాస్తులు చేసుకుంటే పరిశీలన చేసి మిగతా వారికి సైతం రుణమాఫీ వర్తింప చేస్తా మని దరఖాస్తు పెట్టుకోమని రైతులకు కోరగా రైతులు పరుగు పరుగున పోయి రైతు వేదిక చుట్టూ తిరుగుతున్నారు మండల కేంద్ర ము నందు రైతు వేదిక ఉండటంతో సుదీర్ఘ ప్రాంతాలు నుండి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు జిరాక్స్ సెంటర్లు చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు రైతు వేదికల నందు అందజేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వము ఆలోచన చేసి ప్రతి రైతు కేంద్రం వద్ద దరఖాస్తులు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం మండల కేంద్రాలకు చేరుకుని రుణమాఫీ దరఖాస్తులు పెట్టు కోవలసిన పరిస్థితి దాపురించింది ప్రభుత్వం బ్యాంకుల వద్ద రైతుల అన్ని వివరాలు ఉన్నాయని రైతులను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా ప్రభుత్వం తీరు ఉందని మండల కేంద్రానికి అనేక గ్రామీణ ప్రాంతాల నుండి పనులు మానేసి ఇంత దూరం ప్రయాణం కొనసాగించి దరఖాస్తులు పెట్టుకోవలసిన పరిస్థితి ఇంత దూరం ఎలా వెళ్లాలో అర్థం కాక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తప్పనిసరిగా ప్రభుత్వం ఆలోచన చేసి గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి రైతు వేదికల వద్ద దరఖాస్తులు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సీతారాం ఏచూరికి వరంగల్ బార్ అసోసియేషన్ ఘన నివాళి




**హన్మకొండ సుబేదారి సెప్టెంబర్13(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** ప్రముఖ కమ్యూనిస్టు, సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి, జేఎన్ యూ పూర్వ విద్యార్థి నేత కామ్రేడ్ సీతారాం ఏచూరికి వరంగల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ హాల్లో ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ మాట్లాడుతూ మాట్లాడుతూ పీడిత,తాడిత అణగారిన వర్గాల వైపు నిలబడి గొంతుకై ఎలుగెత్తిన వామపక్ష యోధుడు కామ్రేడ్ ఏచూరి అని కొనియాడారు. కార్మికుల కోసం, కర్షకుల కోసం నిరంతరం పోరాటాలు చేసిన యోధుడని, ఏచూరి మరణం వామపక్షాలకు తీరని లోటని అన్నారు. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో అడుగుపెట్టిన దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా జాతీయ రాజకీయాలలో ఆయన క్రియాశీలంగా వ్యవహరించారని గుర్తు చేశారు. దేశ రాజకీయాలలో చరిత్ర సృష్టించిన మహా నాయకుడు ఏచూరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ హనంకొండ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లాడే రమేష్ ,బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ నబి, న్యావదులు గంజి గణేష్, కొత్త పెల్లి చిరంజీవి, డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రీ ,షేక్ రఫీ ,సిరిమల్ల అరుణ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు రెండో విడత డబ్బులను విడుదల చేయాలని నిరసన..



**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని పూర్తిగా అమలు చేయాలని మార్పిఎస్ ఎంఎస్పి నాయకులు డిమాండ్ చేస్తూ జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిరసన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు ధనవంతులు కావాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం మొదటి విడత నిధులను విడుదల చేసి దళితులకు అందించారు. మొదటి విడత డబ్బులతో దళితులు వచ్చినంత ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపాధి పొందారు. రెండో విడత డబ్బుల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. కానీ అవి అందని ద్రాక్ష లా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండవ విడత డబ్బులు ఖాతాలలో వున్నాయి కానీ విడిపించుకోకుండ లాక్ చేశారు. బ్యాంక్ ఖాతాలో వున్నా రెండవ విడత డబ్బులను విడుదల చేసి దళితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళితులు అధైర్య పడవద్దు దళిత బంధు రెండవ విడత డబ్బులను ఇప్పిస్తా అని హామీ ఇచ్చి మొహం చాటేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు సంబంధించిన దళిత బంధు రెండవ విడత డబ్బులను దళితులకు అందించకపోతే ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్



**మహమ్మదాబాద్ సెప్టెంబర్.13 (మన వార్త ప్రతినిధి):** మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ అండర్ 17 బాలురు, బాలికలు, అండర్ 14 బాలురు,బాలికల, వాలీబాల్ పోటీలను ప్రారంభించిన జిహెచ్ఎం రాజు నాయక్ , ఇన్చార్జి హెచ్ఎం పాండురంగారెడ్డి, కమతం రాజేందర్రెడ్డి, మాజీ పీఈటి ఏ రాములు, షష్ట్యాబ్ది ఉత్సవ కమిటీ కోశాధికారి ముంతాజ్, అనంతయ్య గుప్తా, పీడీ పీ శ్రీనివాస్ రెడ్డి, అండర్ 17 బాలురు పాల్గొన్న వాలీబాల్ టోర్నమెంట్లో, జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల మహమ్మదాబాద్ వారు, ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నంచర్ల వారు అందుకున్నారు, అండర్ 17 బాలికల విభాగంలో జెడ్పిహెచ్ఎస్ జూలపల్లి పాఠశాల ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి కేజీబీవీ బాలికలు మహమ్మదాబాద్ వారు అందుకున్నారు, అండర్ 14 బాలుర విభాగంలో ప్రథమ బహుమతి జడ్పిహెచ్ఎస్ మహమ్మదాబాద్ వారు ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ జూలపల్లి వారు అందుకున్నారు, అండర్ 14 బాలికల విభాగంలో జడ్పిహెచ్ఎస్ జూలపల్లి ప్రథమ బహుమతి కేజీవీబీ మహమ్మదాబాద్ ద్వితీయ బహుమతి, గెలుపొందారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు వివిధ గ్రామాల పిఈటిలు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు...



**రుద్రంగి (రాజన్న సిరిసిల్ల) మన వార్త ప్రతినిధి స్వామి** మండల కేంద్రం లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉపాధ్యాయినిలు వినాయకునికి మహా నైవేద్యం సమర్పించారు ఇందులో భాగంగా 108 రకాల ప్రసాదాలు సమర్పించారు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ మాట్లాడుతూ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు గొప్ప స్థాయిలో ఉండాలని ఈ సందర్భంగా వినాయకుని కోరుకున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు హరినాథ్ రాజ్ మరియు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే




**మహబూబ్ నగర్ . సెప్టెంబర్ 13. (మన వార్త ప్రతినిధి ) :** మహబూబ్ నగర్ పట్టణంలోని కోయిల్ కొండ రోడ్ దగ్గర వీరాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపంలో ప్రతిష్ఠించిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారికి శుక్రవారం సాయంత్రం జరిగిన పూజా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కి యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, మరియు శ్రీ వీరాంజనేయ యువజన సంఘం సభ్యులు కాంతు, చిన్న రాములు, నర్సింలు, శ్రీను, సత్యనారాయణ తదితరులు ఉన్నారు .

# మిస్సింగ్ కేసు నమోదు..

**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** భార్య పిల్లలు కనబడటంలేదని భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి కి చెందిన మండ సురేష్ గౌడ్ (27 ) అనే వ్యక్తి ఆగస్టు 12న ఉదయం కూలి పనికి వెళ్లి మధ్యాన్నం ఇంటికి వచ్చేసరికి తన భార్య అంజలి (25 ) కుమారుడు సహర్ష్( 6) కూతురు రిహాన్షి ఇంట్లో కనబడకపోవడంతో చుట్టు పక్కల వెతికి తన బంధువులను అడిగగా రాలేదని తెలపగా,శుక్రవారం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా సురేష్ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి...




**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సౌడమల యోహాన్, అయిత రాధాకృష్ణ అన్నారు. జమ్మికుంట ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా నాలుగో మహాసభలు ఈనెల 15వ తేదీ ఆదివారం రోజున ఎల్ఐసి ఏజెంట్ల భవన్ గణేష్ నగర్ టు కోతి రాంపూర్ ఏరియాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. మహాసభల్లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్తు కార్యచరణను రూపొందించుకుంటామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డులు రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని వారు తెలిపారు. ఈ సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు ఏబుసి సంపత్ సహాయ కార్యదర్శి ఎం డి ఖాజా ఖాన్, కోశాధికారి దయ్యాల సుధాకర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఏచూరి లేని లోటు పూడ్చ లేనిది..

**మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి అంతోని:** మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ గద్దర్ అభిమా నుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి, సిఎల్ .యాదగిరి మాట్లాడుతూ.సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి (72) కన్ను మూశారు.ఊపిరి తీత్తుల ఇన్ఫెక్షన్ తో గత నెల 10 నుండి ఢిల్లీ లో ఏయిమ్స్ లో చికత్స పొందుతున్న ఆయన తుదిశ్వాస విడి చారు దింతో ప్రజలల్లో,కమ్యూనిస్ట్ వర్గాలలో విషాదం నేలకొంది. 1992 నుండి పార్టీ పోలీట్ బ్యూరో సభ్యుడుగా ఉన్నారు. 2005 నుండి 2017వరకు రాజ్య సభ ఎమ్.పి.గా పనిచేశారు. ఏచూరి లేని లోటు పూడ్చ లేనిది.అ పకృతి దేవతలను వేడు కు%శీ%టున్నాం.జోహార్లు కామ్రేడ్ ఏచూరి కి,అమర్ హై కామ్రాడ్ ఏచూరి సి.యల్. యాదగిరి, అధ్యక్షులు,గద్దర్ అభి మానుల సంఘం, కే.డి.రమేశ్, ఉపద్యాక్షులు, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటీ, బంటు వెంకటేష్, కో- కన్వీనర్, డోలాక్ విజయ్,జజ్జనక కళా మండలి.ఏ. అవిలయ్య,అధ్యక్షులు,తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం, గద్దర్ సాంబాన్న. పాల్గొన్నారు.

# హసన్ పర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం



**హసన్ పర్తి సెప్టెంబర్ 13( మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్):** హసన్ పర్తి మండలంలో 65 డివిజన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన రేనుకుట్ల దుర్గాప్రసాద్ మాదిగ అతను గత రెండు నేలల క్రితం 16/7/24 సమాచార హక్కు చట్టం కింద ఎమ్మార్వో కి కావలసినటువంటి సమాచారాన్ని కోరగా అట్టి దరఖాస్తును ఇన్వార్డులో ఇవ్వమన్నారు అక్కడున్నటువంటి సిబ్బంది స్టాంపు వేసి రిసీవ్ కాపీ ఇచ్చినారు కానీ 11/9/24 అనగా నేటికీ 55 రోజులు కావస్తుంది కానీ దీనిపై సమాచారం ఇవ్వండి అని సంబంధిత అధికారి దగ్గరికి వెళ్ళగా రికార్డులు చూసి ఈ పేరు పైన ఎలాంటి దరఖాస్తు నమోదు కాలేదు అని చెప్పారు ఆలా చెప్పడం తో ఎమ్మార్వో చల్ల ప్రసాద్ ని విచారణ కోరగా ఎమ్మార్వో తిరిగి జిరాక్స్ పేపర్ ఇవ్వండి సంబంధించిన నెంబర్ వేసి ఇస్తాము అన్నారు. ఇంత నిర్లక్ష్యం ఒక పత్రిక విలేకరికే ఇలా జరిగినప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి.ఈ మండలం లో ప్రభుత్వ ఉద్యోగస్తులు వున్నారా? లేక ప్రైవేట్ వ్యక్తులు వున్నారా? ఈ ప్రైవేట్ వ్యక్తులు ఏ విధమైన హక్కుతో పనిచేస్తున్నారు? దీని పై తక్షణమే అధికారులు స్పందించి అలాగే ఈ సమాచార హక్కు చట్టం ఉన్నటువంటి అధికారులు, ఆర్డీవో,కలెక్టర్ తదితర అధికారులు ఇంత నిర్లక్ష్యంపై వెంటనే స్పందించాలని కోరారు.

## సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్...



**బోడుప్పల్, సెప్టెంబర్ 13:**మేడ్చల్ల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పోరేషన్ చిన్నక్రాంతి కాలనీలో కాంట్రాక్టర్ సంపత్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ భూమిపూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... నూతన సీసీ రోడ్ల నిర్మా పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు.అదేవిధంగా కాలనీ మెయిన్ లైన్ లో కూడా దసరా లోపు సీసీరోడ్డు పనులు ప్రారంభించి.. పూర్తి అయ్యేలా చేస్తానని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో సీసీ రోడ్డు నిర్మించాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు గొరిగే నర్సింహా కురుమ, సింహా చారి,వెంకటేష్ గౌడ్,అంజయ్య,శివరాత్రి నరేష్,అశోక్ కురుమ,నల్లగంటి నరేష్, పరమేశ్ యాదవ్, విక్రమ్ గౌడ్,మస్తాన్ భాస్కర్,మల్లేష్ కురుమ, నరేష్ గౌడ్, సందీప్,వెంకట చారి,హరి ప్రసాద్, యకస్వామి కురుమ,శివారెడ్డి తదిత.

# వైద్యుల రక్షణకు బలమైన చట్టాలు అమలు చేయాలి



**-ఐ ఎం ఎ అధ్యక్ష కార్యదర్శులు.**

**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** వైద్యుని పై జరిగిన దాడిని జమ్మికుంట,హుజూరాబాద్ ఐ ఎం ఏ అధ్యక్షు కార్యదర్శులు తీవ్రంగా ఖండించారు.పెద్దపల్లి జిల్లాలో వైద్యుని పై జరిగిన దాడిని జమ్మికుంట, హుజూరాబాద్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ అంకం సుధాకర్,డాక్టర్ ఉడుగుల సురేష్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యుడు నారాయణుడితో సమానమని పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. వైద్యుల పై దాడులు చేయడం అమానుష్యమైన చర్య అని చెప్పారు.వైద్యులు ఎవరి ప్రాణాలు తీయారు.పలు వ్యాధుల రీత్యా పరిణామాలు సంభవించినప్పుడు వాటిని డాక్టర్ల తప్పిదంగా భావించి దాడులు చేయడం చట్ట వ్యతిరేకం అని చెప్పారు.డాక్టర్ల తప్పిదం జరిగితే ఐ ఎం ఏ కు ,పోలీస్ శాఖకు ఫిర్యాదు చెలయాలి కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని సూచించారు.అలాగే వైద్యుల రక్షణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బలమైన చటలు తీసుకురావాలని, దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు.

# భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకుల ముందస్తు అరెస్ట్



**హసన్ పర్తి సెప్టెంబర్13(మనవార్తప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** భారత రాష్ట్ర సమితి హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటి పై జరిగిన దాడికి నిరసనగా మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించడం లో భాగంగా ముందస్తుగా 66వ డివిజన్ నాయకులను అరెస్టు చేసిహసన్ పర్తి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్టు అయిన వారిలో 66వ డివిజన్ పార్టీ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి వికృతమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని ఇందులో భాగంగానే ప్రతిపక్ష నాయకుల పై దాడులు చేస్తున్నాడని అక్రమ అరెస్టులను రేవంత్ రెడ్డి సర్కారుకు వెన్నతో పెట్టిన విద్యని ఈ ప్రభుత్వ పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే తగిన గుణపాఠం తప్పదని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో స్థానిక నాయకులు డివిజన్ ఉపాధ్యక్షులు ఇమ్మడి రాజేందర్, దీకొండ బిక్షపతి,గౌరిశెట్టి కృష్ణమూర్తి ఆరేపల్లి శ్రావణ్, గుండ మీది విజయ మోహన్, వేల్పుల తిరుపతి, నల్ల కిరణ్, ఆకుల ప్రభాకర్, చంద్రకర్ రెడ్డి, దాడి నాగ రాజు, మొట్టె గణేష్, పోరండ్ల శ్రీకాంత్ ముందస్తు అరెస్ట్ చేశారు.....

# ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు..




**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):**68వ ఎస్ జి ఎఫ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జమ్మికుంట మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు మరియు బహుమతి ప్రధానోత్సవం జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట పట్టణ సిఐ రవి, ట్రస్మా మండల అధ్యక్షులు సంపత్ రావు, బాలుర హెచ్ఎం సదానందం, జమ్మికుంట ఎస్ జీ ఎఫ్ సెక్రటరీ శ్రీలత, జెడ్పిహెచ్ఎస్ గర్ల్స్ సుధాకర్, సొల్లు సారయ్య, మరియు వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్టణ సిఐ రవి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు తప్పకుండా శారీరక దారుఢ్యం కలిగి ఉండాలని,అందుకుగాను ప్రతిరోజు విద్యార్థిని విద్యార్థులు ఆటలలో పాల్గొనాలని సూచించారు. తర్వాత మండల స్థాయిలో పాల్గొన్న మొదట మరియు రెండవ బహుమతి పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బీ ఆర్ ఎస్ నాయకులు ముందస్తు అరెస్టు



**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** బీ ఆర్ ఎస్ నాయకులను జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. గురువారం హైదరాబాద్ లో జరిగిన సంఘటన పిలుపుమేరకు స్థానిక నాయకత్వం హైదరాబాద్ కు వెళుతుండగా పోలీసులు అడ్డుకొని 30 మంది బీ ఆర్ ఎస్ నాయకులను అరెస్టు చేశారు.మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు ను హౌస్ ఆరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపేందుకు వెళుతున్న నాయకులను అడ్డుకోవడం అప్రజా స్వామిక చర్య అని వారు అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో రౌడీ రాజ్యమేలుతుందని. అరెస్టులు, నిర్బంధాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు,సొసైటీ చైర్మన్ సంపత్, బీ ఆర్ ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు రాజ్ కుమార్, మాజి సర్పంచ్ వంశి, కౌన్సిలర్లు భాస్కర్,రమేష్,శ్రీనివాస్, నాయకులు మొలుగురి మొగిలి, మంద రాజేష్,నారాయణ, రాకేష్, వీరన్న,తదితరులు ఉన్నారు.